GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శుక్రవారం - అక్టోబర్ 20-2023 పేజీలు : 3

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

# కాంగ్రెస్ పార్టీ.. ఈ దేశానికి సీ టీమ్..

- రాహుల్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
బీఆర్ఎస్ పార్టీ ఎవరికి బీ టీమ్ కాదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్ అని మాట్లాడిన రాహుల్ గాంధీపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీకి బీ టీమ్ అని రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు.. మేం బీజేపీ బీ టీమ్ కాదు.. మీరు ఈ దేశానికి సీ టీమ్. సీ టీమ్ అంటే ఏంది.. చోర్ టీమ్ మీరు.. చోర్ టీమ్ అని కేటీఆర్ విమర్శించారు. ఏ టు జడ్ కుంభకోణాలు చేసిన దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నిప్పులు చెరిగారు. ఏ అంటే ఆదర్శ్, బీ అంటే భోఫోర్స్, సీ అంటే కామన్వెల్త్.. ఇలా చెప్పుకుంటూ పోతే జడ్ దాకా ఉన్నాయి. ఆకాశం నుంచి పాతాళం దాకా దోచుకున్న పార్టీ, దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ఆకాశంలో ఎగిరే అగస్త్య హెలికాప్టర్ నుంచి పాతాళంలో ఉండే బొగ్గు దాకా దేన్ని వదలకుండా దోచుకున్న పార్టీ




కాంగ్రెస్ పార్టీ. కుంభకోణాల్లో స్వయంగా మీ కేంద్ర మంత్రులు జైళ్లకు పోయారు. గురువారం ఆఖరికి నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మీద ఈడీ విచారణ జరుగుతోంది. మేం బీ టీమ్ కాదు.. ఈ దేశానికి మీరే సీ టీమ్. రేపటి రోజున అల్టిమేట్‌గా.. ఇక్కడ పది మంది గెలిచినా, పన్నెండు మంది గెలిచినా.. వారిని రేవంత్ రెడ్డి తీసుకెళ్లి బీజేపీలో గంపగుత్తగా చేరుతాడు. ఇవాళ రాసిపెట్టుకోండి.. మీడియా ముఖంగానే చెబుతున్నాను. రేవంత్ రెడ్డి సంగతి మీకు తెలియదు రాహుల్ గాంధీ. రేవంత్ బీజేపీ కోవర్ట్. కాంగ్రెస్‌లో బీజేపీ ఏజెంట్ ఆయన. బీజేపీ తెచ్చి మీ కాంగ్రెస్ పార్టీలో ఇరికించింది. మీకు తెలియక గాడ్సేకు గాంధీ భవన్‌ను అప్పజెప్పారని రాహుల్ గాంధీపై కేటీఆర్ ధ్వజమెత్తారు.



## చంద్రబాబుకు ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ

- నవంబర్ 1 వరకు రిమాండ్ పొడిగింపు

**టీ మీడియా, అక్టోబర్ 19, విజయవాడ :**
టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్కిల్ స్కాం కేసులో మరో ఎదురుదెబ్బ తగిలింది. చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను నవంబర్ 1 వరకు పొడిగించింది విజయవాడ ఏసీబీ కోర్టు. ఇకపోతే స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడు రిమాండ్ నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను పొడిగించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడును వర్చువల్‌గా ఏసీబీ న్యాయమూర్తి విచారించారు. అనంతరం చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను పొడిగించింది. నవంబర్ ఒకటి వరకు రిమాండ్ పొడిగిస్తున్నట్లు విజయవాడ ఏసీబీ కోర్టు తెలిపింది. హెఈ క్రమంలో జైలులో తన సెక్యూరిటీ విషయంలో పలు అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు కోర్టుకు తెలిపారు. దీంతో భద్రత విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖితపూర్వకంగా అందించాలని కోర్టు ఆయనకు సూచించింది. వాటిని వివరిస్తూ జైలు నుంచి లేఖ రాయాలని జడ్జి చెప్పారు. ఆ లేఖను తనకు అందజేయాలని జైలు అధికారులను ఆదేశించారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో దాఖలైన పిటిషన్ల నేపథ్యంలో జడ్జి స్పందించారు. చంద్రబాబు ఆరోగ్యంపై అధికారులను ఆరా తీశారు. ఆయన మెడికల్ రిపోర్టులు కోర్టుకు అందజేయాలని ఆదేశించారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఇండియా ఘన విజయం

**టీ మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్ :**
వరల్డ్ కప్ లో మరో మ్యాచ్ ఏకపక్షముగా సాగింది. ఈ రోజు పుణేలో ఇండియా-బంగ్లాదేశ్ ల మధ్యన జరిగిన మ్యాచ్ లో రోహిత్ శర్మ సేన స్పష్టమైన కమాండ్ తో అన్ని విభాగాలలోనూ బంగ్లాను చిత్తు చేసి వరుసగా నాలుగవ విజయాన్ని అందుకుంది.






## సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ కీలక హామీ

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
తెలంగాణలో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే విజయభేరి బస్సు యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లాలో ప్రారంభమైన ఈ యాత్ర భూపాలపల్లికి చేరుకుంది.



## ఉత్తర కొరియా గ్రేనేడ్ రాకెట్లను వాడిన హమాస్

**టీ మీడియా, అక్టోబర్ 19, గాజా:**
గాజాపై అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఉగ్రవాదులు వేల సంఖ్యలో రాకెట్లతో విరుచుకుపడ్డ విషయం తెలిసిందే. అయితే ఆ దాడిలో ఉత్తర కొరియాకు చెందిన ఎఫ్-7 రాకెట్ గ్రేనేడ్లను హమాస్ వాడినట్లు తెలుస్తోంది. హమాస్‌కు చెందిన కొన్ని ఆయుధాలను ఇజ్రాయిల్ సీజ్ చేసింది. దానికి సంబంధించిన వీడియోను రిలీజ్ చేశారు. అయితే ఆయుధ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. హమాస్ ఉగ్రవాదులు ఉత్తర కొరియాకు చెందిన ఎఫ్-7 రాకెట్ గ్రేనేడ్లను వాడినట్లు తెలుస్తోంది. భుజంపై నుంచి కాల్చే ఆ ఆయుధాలను సాధారణంగా ఆర్మీ వాహనాలను పేల్చేందుకు వాడుతుంటారు. రాకెట్ గ్రేనేడ్లను సింగిల్ వార్‌హెడ్‌గా వినియోగిస్తారు. చాలా వేగంగా దాన్ని రీలోడ్ చేయవచ్చు. గెరిల్లా దళాలు ఈ ఆయుధాలను ఎక్కువగా వాడుతుంటారు. సిరియా, ఇరాక్, లెబనాన్, గాజా స్ట్రిప్‌లో ఎక్కువగా ఎఫ్-7 రాకెట్లను గుర్తించినట్లు ఆయుధ నిపుణుడు ఎన్ఆర్ జెన్‌జెన్ జోన్స్ తెలిపారు. చాన్నాళ్ల నుంచి పాలస్తీనా మిలిటెంట్ గ్రూపుకు నార్త్ కొరియా సపోర్టు ఇస్తుందని, ఆ దేశానికి చెందిన ఆయుధాలు సిరియా ప్రాంతాల్లో గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# గతంలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతోంది

- ఏపి సీఎం జగన్

**టీ మీడియా, అక్టోబర్ 19, కర్నూలు :**
ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు పథకం కింద 3,25,020 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.325.02 కోట్లు జమ చేశారు సీఎం జగన్. కంప్యూటర్ బటన్ నొక్కి అర్హులైన రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు రూ.10 వేల చొప్పున చేదోడు సాయం అందించారు. ఈ విడతలో 1,04,551 మంది రజకులకు రూ.104.55 కోట్లు, 1,80,656 మంది టైలర్లకు రూ.180.66 కోట్లు, 39,813 మంది నాయీ బ్రాహ్మణులకు రూ.39.81 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ విడిపోయాక ఇప్పటి వరకు రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని పాలించాయన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి తేడా గురించి చెబుతూ.. గతానికి ఇప్పటికి రాష్ట్రం మారలేదు, బడ్జెట్ మారలేదన్నారు. రాష్ట్రంలో మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమేనని పేర్కొన్నారు. అయినా గతంలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతోందని, అదెలా సాధ్యమైందో ఆలోచించాలని ప్రజలను కోరారు. కేవలం ముఖ్యమంత్రి మారడం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. గతంలో పొదుపు సంఘాల మహిళల సమస్యలు తొలగిపోవాలంటే చంద్రబాబు పాలన రావాలంటూ టీవీల్లో అడ్వర్టైజ్ మెంట్ వచ్చేదని జగన్ గుర్తుచేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు, ముఖ్యమంత్రి అయ్యాడు. అయినా పొదుపు సంఘాల మహిళల కష్టాలు మాత్రం పోలేదని వివరించారు. ఉన్న కష్టాలు తీరకపోగా అప్పటి వరకు వచ్చిన సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశారని విమర్శించారు. రైతన్నలకూ ఇదే పరిస్థితి ఎదురైందని, పంట రుణాల మాఫీ విషయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని, సున్నా వడ్డీ పథకానికి రైతులు దూరమయ్యారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో గజదొంగల ముఠా ఉండేదని, ప్రజల సొమ్మును దోచుకునే కార్యక్రమం జరిగేదని జగన్ విమర్శించారు.



# 11 రోజుల్లోనే రూ.243కోట్ల పట్టివేత..

- విస్తుబోతున్న ఈసీ వర్గాలు

**టీ మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్:**
తెలంగాణలో ప్రలోభాలు, నగదు తరలింపు పరంపర జోరుగా కొనసాగుతోంది. గురువారం ఉదయం నాటికే పోలీసులు పలు జిల్లాల్లో స్వాధీనం చేసుకున్న అన్నింటి విలువ రూ. 243కోట్లకు చేరింది. మొత్తంగా రూ.243,76,19,296 కోట్లతో పోలీసులు, ఈసీ సాక్షాత్తూ విస్తుపోయేలా స్వాధీనాల జోరు కొనసాగుతోంది. ఇక నామినేషన్ల ఘట్టం, ప్రచారం, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇంకా ఎంత మొత్తం స్వాధీనం చేసుకుంటారో చూద్దామని కేంద్ర ఎన్నికల సంఘమే తెలంగాణపై ఉత్సుకతతో ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

రాష్ట్రమంతటా చెక్‌పోస్టులకు తోడు ఎక్కడికక్కడ పోలీసులు బారికేడ్‌లు ఏర్పాటు చేసి చేస్తున్న తనిఖీలతో సామాన్యులు, అత్యవసర పనులమీద వెళ్తున్న ప్రజలకు ఇబ్బందులైతే తప్పడంలేదు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జరుగుతున్న తనిఖీల్లో అత్యవసరాలు, వ్యాపారం కోసం తీసుకెళ్తున్న నగదును కూడా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజువారీ లావాదేవీలు, బ్యాంకులకు వెళ్తున్న సమయంలోనూ తమ వద్ద ఉన్న నగదు స్వాధీనం చేసుకుంటున్నారని మద్యం దుకాణదారులు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా ఆభరణాలు అన్నింటికీ రసీదులు ఉండబోవని, వాటిని కూడా స్వాధీనం చేసుకోవడం వల్ల తమ ఉపాధి దెబ్బ తింటున్నదని స్వర్ణకారుల సంఘం వాపోతోంది. ఎన్నికల సందర్భంగా తెలంగాణలో స్వల్పకాలంలోనే స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, ఆభరణాలు, కానుకలు పెద్ద మొత్తంలో పెరిగాయని ఈసీ మరింత నిఘా పెడుతోంది. ఈ క్రమంలోనే గత ఫిర్యాదులు, తాము ఉర్తించి అంశాల ఆధారంగానే కాకుండా ఇంకా ఇతర



అంశాలను దృష్టిలో పెట్టుకొని పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారులను ఈసీ బదిలీ చేసిన సంగతి తెలిసింది.అనంతర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఖచ్చితమైన ఆదేశాలనివ్వడంతో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే తనిఖీలు ప్రారంభించారు. సరిహద్దుల్లో 148 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ నెల తొమ్మిదో తేదీన ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు. సరైన వివరాలు లేని నగదు, ఆభరణాలతో పాటు అక్రమంగా సరఫరా చేస్తున్న మద్యం, కానుకలు, గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు.

భారీ ఎత్తున నోట్ల కట్టలు, బంగారు, వెండి ఆభరణాలు, మద్యం పట్టుబడుతోంది. స్వాధీనం అయిన సొత్తు మొత్తం ఇప్పటికే గత ఎన్నికలను అధిగమించింది. ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు రూ. 87కోట్ల 92 లక్షలుకాగా, అక్రమ సరఫరా ద్వారా పట్టుబడిన మద్యం 65223 లీటర్లు. 18,874 కిలోల నల్ల బెల్లం, 655 కిలోల ఆలం కాగా.. వాటి విలువ రూ.10.21కోట్లు. రూ.7.72 కోట్ల విలువైన 2950 కిలోల గంజాయి పట్టుబడింది. సరైన ఆధారాలు, పత్రాలు, వివరాలు లేని 181 కిలోల బంగారు, 693 కిలోల వెండి, 154 క్యారట్ల వజ్రాలు, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నవాటి విలువ రూ.120 కోట్ల 40 లక్షలకు పైగా ఉంది. వీటితో పాటు రూ.17.48 కోట్ల విలువైన ల్యాప్‌టాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు, క్రీడా సామగ్రి, బియ్యం మొదలైన వస్తువులు పటుబడ్డాయి ఆభరణాలునగదు, అన్ని వస్తువులు కలిపితే ఇప్పటి వరకు స్వాధీనం అయిన మొత్తం సొత్తు విలువ రూ.243 కోట్ల 76 లక్షల 19 వేల 296. ఇది గత శాసనసభ ఎన్నికల రికార్డును అధిగమించింది.2018 ఎన్నికల సమయంలో రూ.97 కోట్ల నగదు, 2.3 కోట్ల విలువైన మద్యం, రూ.42 లక్షల విలువైన మత్తు పదార్థాలు, 3.2 కోట్ల బంగారం, వెండి, తదితర విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మరో 34 కోట్ల విలువైన ఇతర వస్తువులు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నగదు, అన్ని వస్తువులను కలిపితే 2018 ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ రూ.137 కోట్ల 97 లక్షలు మాత్రమే. అప్పుడు ఎన్నికల ప్రక్రియ మొత్తంలో స్వాధీనం అయిన మొత్తం కంటే.. ఈ దఫాలో షెడ్యూల్ నుంచి పదకొండు రోజుల్లోనే అంతకు మించిన మొత్తం పట్టు-బడింది.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- కేసీఆర్ అవినీతి పక్క రాష్ట్రాలకు విస్తరించిది
- రాహుల్ గాంధీ


**టీ మీడియా, అక్టోబర్ 19, కాటారం:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కాటారంలో గురువారం ఉదయం జరిగిన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. గురువారం ఉదయం భూపాలపల్లి నుండి కాటారం వరకు బస్సులో రాహుల్ గాంధీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాహుల్ మాట్లాడుతూ..కేసీఆర్ అవినీతిపై ఎందుకు దర్యాప్తు చేయడం లేదని బీజేపీని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై ఈడీ, సీబీఐ ఎందుకు ఫోకస్ పెట్టలేదన్నారు. కేసీఆర్ తన అవినీతిని పక్క రాష్ట్రాలకు కూడ విస్తరించారని ఆయన ఆరోపించారు. దేశంలోనే అవినీతి ప్రభుత్వం తెలంగాణలో ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ అవినీతి కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవినీతికి పాల్పడుతున్న కేసీఆర్‌పై ఎలాంటి చర్యలు లేవన్నారు. కానీ తనపై బీజేపీ సర్కార్ ఇరవైకి పైగా కేసులు నమోదు చేశారని ఆయన గుర్తు చేశారు.



## కామ్రేడ్లతో కాంగ్రెస్‌కు తేలని సీట్ల పంచాయితీ

- ఐదేసి సీట్లు ఇవ్వండి..

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
కాంగ్రెస్-కామ్రేడ్ల సీట్ల పంచాయితీ కొనసాగుతూనే ఉంది. ఐదేసి సీట్లు ఇవ్వాలని సీపీఐ, సీపీఎం ప్రతిపాదనలు పెడితే.. చెరో రెండేసి ఇచ్చేందుకు కాంగ్రెస్?సముఖంగా ఉంది. ఇందులో ఒకటి కోరుకున్న సీటు.. మరొకటి వేరోచోట ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను కామ్రేడ్స్?అంగీకరించడం లేదు. రెండేసి సీట్లు తాము కోరుకున్న చోట ఇవ్వాలని పట్టుబడుతున్నారు.సీపీఎం, సీపీఐ చెరో ఐదు స్థానాలు ఇవ్వాలని కాంగ్రెస్‌ను కోరుతున్నాయి.



# బిఆర్ఎస్ నుంచి రాజీనామా చేసిన చాల్లా నారాయణ రెడ్డీ

**టీ మీడియా, అక్టోబర్ 19, మంథని :**
మంథని నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వ రాజీనామా చేసిన చల్లా నారాయణ రెడ్డి రాజీనామా అనంతరం వారు మాట్లాడుతూ..చల్లా నారాయణ రెడ్డి అనే నేను, మీ పిలుపు మేరకు అప్పటి తెరాస ఇప్పటి బి ఆర్ ఎస్ పార్టీలో 2017లో చేరడం జరిగింది. నేను అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల జడ్పీటీసీ గా, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా ఉన్నాను. పార్టీలో చేరినప్పటి నుండి ఈ రోజు వరకు %దీ=వా% పార్టీ కోసం అంకిత భావంతో, చిత్తశుద్ధితో పని చేశాను. కానీ నా అనుభవాన్ని, సుదీర్ఘ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రను దృష్టిలో పెట్టుకొని అయిన నాకు పార్టీ సముచిత స్థానం కల్పించలేకపోయినందుకు చాలా బాధపడుతున్నాను. 2019 స్థానికసంస్థల ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో 5మండలాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అయిన కాటారం మండలంలో %దీ=వా% పార్టీ జడ్పీటీసీ నేను నా బుజాల స్కందాల మీద వేసుకొని గెలిపించాను.భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి 5మండలాలో ఒక్కటి అంటే ఒక్క %దీ=వా% పార్టీ అభ్యర్థి కూడా గెలవలేదు కానీ నాకు అప్పగించిన బాధ్యతలను అంతఃకరణ శుద్ధితో %దీ=వా% పార్టీ లేని మండలంలో %దీ=వా% పార్టీ జెండా ఎగురవేశ,కాటారం మండలం నుండి ప్రతినిత్యం వహిస్తున్న జడ్పీటీసీని భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా మీరు నియమించారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి %దీ=వా% పార్టీ అభ్యర్థి ఓడిపోయినా తర్వాత 2019లో కమాన్ పూర్ జడ్పీటీసీ గా టికెట్ ఇచ్చిన తర్వాత పూర్తి నిబద్ధతతో పని చేసి గెలవని సీట్ ని నా పోల్ మేనేజ్మెంట్ తెలిసిన వ్యక్తిగా అక్కడ మీరు నిలబెట్టిన అభ్యర్థని గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించాను. దాని తర్వాత వచ్చిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా పని చేసి మంథని మున్సిపాలిటీలో బి



ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేశ కానీ కనీసం గుర్తింపు లేదు. తెలంగాణ రాష్ట్రం లో ఇటీవలే 2023 ఎలక్షన్స్ గాను మంథని నియోజకవర్గ టికెట్ కేటాయించిన తీరు నన్ను మరియు మంథని ప్రజలను తీవ్రంగా కలిచి వేసింది. మంథని నియోజకవర్గంలో అడుగు భూమి లేని ఓ ప్రజాప్రతినిధి ఈ రోజు వందల ఎకరాలు, వేలాది కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించి, నడి రోడ్డు మీద వామన్ రావు లాయర్ దంపతులను హత్య చేపించి, ఒక దళిత యువకుడి మర్మాంగాలను కోసి చంపించి, ప్రశ్నించిన వారిని అక్రమ కేసులతో బెదిరిస్తూ కార్యకర్తలను బానిసలుగా చూస్తూ, ప్రజా ప్రతినిధులను బెదిరిస్తూ, మానసిక క్షోభకీ గురి చేస్తూ, ఇసుక మాఫియా, భూకబ్జాలు చేస్తూ, డబ్బు పవర్ ఉంటే ఎన్ని హత్యలు చేసిన, అరాచకాలు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవచ్చు అనీ, నాకు ఎదురు ఎవరు లేరు అనీ నియంత పాలన చేస్తున్న వారిని కనీస చర్యలు తీసుకోకుండా మళ్ళీ కీలక (ఎమ్మెల్యే టికెట్) బాధ్యతలు అప్పగించి ప్రోత్సహించడం, నన్ను మరియు మంథని నియోజకవర్గ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అదే విధంగా మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపు మేరకు గత నెల సెప్టెంబర్ 22తేదీన రామారావు గారిని కలిసినప్పుడు వారు ఎమ్మెల్సీ పదవి ఇస్తాను అనీ మాట ఇచ్చారు. కానీ నాకు ఎమ్మెల్సీ పదవి ముఖ్యం కాదు, మంథని నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అవమానం పడుతూ, భయభ్రాంతులకు గురైతూ, ఆర్థికంగా చితికిపోయారు. వారికీ అన్ని రకాలుగా నేను అండగా ఉండాలని నిర్ణయించుకున్నాను అనీ చెప్పి సున్నితంగా తిరస్కరించాను. తెలంగాణ అంటేనే ఆత్మాభిమానం, ఆత్మగౌరవం. కావున స్వలాభం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, చేయకూడని నేరాలు చేసే పార్టీ ద్రోహుల ఆధ్వర్యంలో నేను కలిసి పనిచేయలేను.కాబట్టి ప్రతి కార్యకర్తను, నాయకులను, నా మంథని ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత నా కర్తవ్యం నా చివరి రక్తపు బొట్టు వరకు, నా ఊపిరి ఉన్నంత వరకు, నా చర్మం వలిచి మంథని ప్రజలకు చెప్పులు కుట్టిస్తాను నా మంథని ప్రజలందరిని నా కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది. మంథనినియోజకవర్గంలో "ఇక్కడ అధికార పార్టీ పదవులు అనుభవిస్తున్న నాయకుడు నరికి చంపుతాడు" అనే సంస్కృతిని ప్రాలదోలి కొత్త నాయకత్వానికి నాంది పలకాలని ప్రజలు వేచి చూస్తున్నారు. నేను మంథని నియోజకవర్గంలో "గడప గడపకు మన నారాయణన్న" కార్యక్రమంలో ప్రతీ గ్రామ గ్రామాన తిరిగి ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని, వారికి అండగ ఉన్నాను. ప్రజల్లో మార్పు మొదలైనది. మంథని ప్రజలంతా కొత్త నాయకత్వానికి నాంది పలకాలని చూస్తున్నారు. వారికి అండగ కష్ట సుఖాల్లో నేను తోడుంటా,అందువలన మంథని నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెడుతూ, వారికి అండగా ఉండి, ప్రజాస్వామిక పాలన అందించే దిశగా మరో రాజకీయ పోరాటం చేయాలని నేను నిర్ణయించిన దృష్ట్యా ఈ సందర్భంగా %దీ=వా% పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- కేసీఆర్ అవినీతి పక్క రాష్ట్రాలకు విస్తరించిది
- రాహుల్ గాంధీ

**టీ మీడియా, అక్టోబర్ 19, కాటారం:**
మీ ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలో కేసీఆర్ ఓటమి ఖాయంగా కన్పిస్తుందన్నారు. దొరల తెలంగాణకు , ప్రజల తెలంగాణకు మధ్య పోరాటం సాగుతుందని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.పదేళ్లుగా కేసీఆర్ ప్రజలకు దూరమౌతూ వస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతుందని రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. అదానీ లక్షల కోట్లు అప్పులు తీసుకున్నారన్నారు.అదానీ తీసుకున్న అప్పులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ మాఫీ చేసిందన్నారు. స్వయం ఉపాధి కోసం మహిళలు తీసుకున్న అప్పులను మాత్రం బీజేపీ సర్కార్ మాఫీ చేయలేదని ఆయన విమర్శించారు.ప్రజలు కొనుగోలు చేసే ప్రతి వస్తువులపై జీఎస్టీ పేరుతో పన్ను వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రజల నుండి వసూలు చేసిన పన్నులను అదానీకి కట్టబెడుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.కర్ణాటకలో రైతులకు రుణమాఫీ చేసినట్టుగా రాహుల్ గాంధీ చెప్పారు.కర్ణాటకలో మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా మంథనిలో నిర్వహించిన బస్సు యాత్రలో రాహుల్ మాట్లాడారు. తాను బిజెపికు వ్యతిరేకంగా పోరాడుతున్నాను కాబట్టే ఎన్నో కేసులు పెట్టారన్నారు. "నా సభ్యత్వాన్ని లాక్కున్నారు.. నా ఇంటిని లాకున్నారు. మీ ముఖ్య మంత్రి బిజెపికి మద్దతు ఇస్తున్నారు. అందుకే ఆయన వెంట సీబీఐ, ఈడీలు వెంటపడవు. ఎంఐఎం దేశవ్యాప్తంగా ఎన్నికల్లో పాల్గని బిజెపికి సహాయ పడుతోంది.'బిజెపితో పోరాడు తున్నానని నా డీఎన్ఏ నిరంతరం గుర్తు చేస్తోంది. బిజెపికి మద్దతు ఇచ్చే వారు నాపై విమర్శ లు గుప్పిస్తుంటే నా పోరాటం సవ్యంగా సాగుతోందని అర్థం అవుతోంది. అది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. కచ్చితంగా ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల పాలన ఏర్పడటం ఖాయం. పార్లమెంట్‌లో ఓబీసీ జనాభా ఎంత అని నిలదీశా. దేశాన్ని 90 మంది అధికారులు పరిపాలిస్తున్నారు. అందులో ఓబీసీలు కేవలం ముగ్గురే. అందుకే దేశానికి ఎక్స్‌రే అవసరమని చెబుతున్నా. డాక్టర్ దగ్గరకు వెళ్లగానే ఏ రోగమో తెలియాలంటే ఎక్స్‌రే తీసుకు రమ్మంటారు. మా ప్రభుత్వం రాగానే ముందుగా ఎక్స్‌రే (కులగణన) తీయించే పని చేస్తాం" అని రాహుల్ అన్నారు.

## కామ్రేడ్లతో కాంగ్రెస్‌కు తేలని సీట్ల పంచాయితీ

- ఐదేసి సీట్లు ఇవ్వండి..

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
ఈ పార్టీల మధ్య పొత్తుల అంశం జాతీయ స్థాయిలోనే నడుస్తోంది. అయితే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సీపీఎం, సీపీఐ నేతలతో చర్చలు జరిపి.. చెరో రెండు సీట్లు ఇచ్చేందుకు ప్రతిపాదన పెట్టారనే టాక్ వినిపిస్తోంది. సీపీఐ కోరుకున్న ఐదు సీట్లలో మునుగోడు లేదంటే కొత్తగూడెం ఇస్తామని చెప్పగా.. చివరికి కొత్తగూడెంకు సీపీఐ ఓకే చెప్పినట్లు సమాచారం. మరోటి తాము అనుకున్నట్లుగా చెన్నూరు సీటు ఇస్తామని కాంగ్రెస్?చెప్పినట్టు తెలుస్తోంది. సీపీఎం కోరుకున్న ఐదు సీట్లలో మిర్యాలగూడ సీటు ఇస్తామంటోంది కాంగ్రెస్. మరో సీటుపై క్లారిటీ ఇవ్వలేదు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తమకు తప్పనిసరిగా సీటు ఇవ్వాల్సిందేనని సీపీఎం పట్టుపడుతోంది. ఇప్పటికే సీపీఎం ప్రతిపాదించిన సీట్లలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, మధిరలో అభ్యర్థుల్ని కాంగ్రెస్? ప్రకటించగా.. పాలేరులో మాత్రమే అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ సీటు తమకు ఇవ్వాల్సిందేనని సీపీఎం జాతీయస్థాయి నుంచి గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. రెండో సీటు కింద తమకు చెన్నూరు ఇస్తామనడంపై సీపీఐ అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక సీటులో పోటీ చేయాల్సిందేనని సీపీఐ గట్టిగా పట్టుబడుతోంది. కాంగ్రెస్?ప్రతిపాదించినట్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు సీటుకు ఓకే చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సీపీఐ పోటీ చేయకపోతే, పార్టీకి తీవ్ర నష్టమంటోంది.

## ఇండియా ఘన విజయం

**టీ మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్ :**
ముందుగా బంగ్లా నిర్దేశించిన 257 పరుగుల లక్ష్యాన్ని మరో 7 వికెట్లు 9 ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించి ప్రత్యర్థులకు డేంజర్ బెల్స్ మోగించింది. ఇండియా బ్యాటింగ్ లో రోహిత్ శర్మ (48), గిల్ (53) మంచి ఆరంభాన్ని ఇవ్వగా కోహ్లీ (103), రాహుల్ (34) లు జాగ్రత్తగా ఆడి ఇండియాను గెలిపించారు. కోహ్లీ తన సెంచరీకి మరో మూడు పరుగులు అవసరం అయిన సమయంలో సిక్సు కొట్టి సెంచరీ పూర్తి చేయడం విశేషం. ఈ వరల్డ్ కప్ లో ఇండియాకు ఎదురే లేదని చెప్పాలి.. ఈ విజయంతో మళ్ళీ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ను అధిగమించి మొదటి స్థానానికి చేరుకుంది టీం ఇండియా. ఇక ఇండియా తన తర్వాత మ్యాచ్ లలో న్యూజిలాండ్, ఇంగ్లాండ్, శ్రీలంక, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్ లతో ఆడనుంది.

## హమాస్ కంటే కాషాయ పార్టీ తక్కువేమీ కాదు

**- ఎంపీ సంజయ్ రౌత్**

**టీ మీడియా, అక్టోబర్ 19, ముంబై :**
శివసేన యూబీటీ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాషాయ పార్టీని ఆయన ఉగ్ర సంస్థ హమాస్‌తో పోల్చడం దుమారం రేపింది. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఇజ్రాయెల్-హమాస్ వివాదం గురించి చేసిన వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందనకు కౌంటర్ ఇస్తూ రౌత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అసోం సీఎం హిమంత శర్మ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ హమాస్ కంటే తక్కువేమీ కాదని,




కాషాయ పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి విపక్షాన్ని నిర్వీర్యం చేస్తోందని సంజయ్ రౌత్ మండిపడ్డారు. శర్మ ముందుగా చరిత్రను చదివి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. అసోం సీఎం బీజేపీకి చెందిన నేతని, ఆయన ముందుగా పాలస్తీనా-ఇజ్రాయెల్‌పై మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వైఖరి గురించి తెలుసుకోవాలని అన్నారు. కాగా, అంతకుముందు శరద్ పవార్, ఆయన కూతురు సుప్రియా సూలేపై హిమంత శర్మ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శరద్ పవార్ తన కూతురు సుప్రియా సూలేను హమాస్ తరపున పోరాడేందుకు గాజా పంపుతారని తాను అనుకుంటున్నానని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసేముందు శరద్ పవార్ ప్రసంగాన్ని బీజేపీ శ్రద్ధగా వినాలని శర్మ వ్యాఖ్యలపై స్పందిస్తూ సుప్రియా సూలే పేర్కొన్నారు. హిమంత శర్మ, తాను ఒకే డీఎన్ఏ కలిగి ఉన్నామని, ఇద్దరూ కాంగ్రెస్‌లో పనిచేశామని ఆమె గుర్తుచేశారు. బీజేపీ మహిళలను ఎలా అవమానిస్తుందో తెలిసినా, హిమంత శర్మపై తనకు ఆశలుండేవని, కానీ కాషాయ పార్టీలో చేరగానే ఆయన పూర్తిగా మారిపోవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

## భర్త మృతి పట్ల అనుమానం వ్యక్తం చేసిన భార్య

**-పోలీస్ స్టేషన్లో పిర్యాదు**

**టీ మీడియా, అక్టోబర్ 19, జన్నారం:**
భర్త ఆత్రం నగేష్ మృతి పట్ల తనకు అనుమానం ఉన్నదని, విచారణ జరిపించాలని భార్య ఆత్రం గంగజల స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొర్రిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గోండు గూడ గ్రామానికి చెందిన ఆత్రం నరేష్ ను ఇంధన పెల్లి గ్రామానికి చెందిన ఇత్తినేని వెంకటేష్ అనే వ్యక్తి తన పత్తిచేను లో నీరు పెట్టడం కోసం బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై తీసుకవేళ్ళాడు.అదే రోజు సాయంత్రం నా భర్త




అయిన ఆత్రం నగేష్ చనిపోయాడని, మృతదేహాన్ని తీసుకవచ్చి ఇత్తినేని వెంకటేష్ మా ఇంటి ఆవరణలో వదిలేసి వెళ్ళిపోయాడు.తన భర్త మృతిపై ఇత్తినేని వెంకటేష్ పై అనుమానం ఉన్నదని మృతుడి భార్య గంగజల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సతీష్ తెలిపారు.

## జువ్వియలో జువ్వియలో బతుకమ్మ పాట ఆవిష్కరణ

**టీ మీడియా, అక్టోబర్ 19, జన్నారం:**
తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయబద్ధమైన బతుకమ్మ పండుగ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థలు సగర్వంగా నిర్వహించిన జువియలో జువియలో 2023 బతుకమ్మ పాటను ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా గురు వారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు తొమ్మిది రోజులు జరిగే బతుకమ్మ పండుగను ఎంత ఆనందంగా జరుపుకుంటారు అన్నది కళ్ళకు



కట్టినట్టు ఈ పాటలో చూపించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ ఏ శ్రీనివాస్, విద్యార్థులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## జర్నలిస్టులకూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ..

**టీ మీడియా, అక్టోబర్ 19,హైదరాబాద్:**
తెలంగాణతో పాటు నాలుగు రాష్ట్రాల్లో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సీఈసీ కొత్తగా ప్లాన్ చేస్తోంది. ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టులు, 12 ఇతర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించనున్నట్టు తెలుస్తోంది. ఎఫ్ సీఐ, ఎఎఐ, పీఐబీ, హెయిర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్యరోగ్య శాఖ, %=ఐజ%, పౌరసరాఫరాల శాఖ, బీఎస్ ఎన్ఎల్ తో పాటు.. వార్తల సేకరణ కోసం ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్టు సమాచారం అందుతోంది.ఇక.. వీరంతా నవంబర్ 7వ తేదీలోగా ఫారం-12%ఐ%కి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, కొత్తఓటర్లకు నెలాఖరు నుంచి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరగనుంది. ఈఏడాది రెండు విడతలుగా ఓటర్ల జాబితా ప్రకటించారు. 2023 జనవరి నుంచి కొత్తగా 40 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జనవరి1 నుంచి 27 లక్షల 50 వేలకు పైగా ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి తపాలా శాఖ ద్వారా ఓటర్ల ఇంటి చిరునామాకు పంపిచారు. ఆ తర్వాత కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి సంబంధించిన గుర్తింపు కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చారు. మిగిలిన వారి కార్డుల ముద్రణ పూర్తిచేసి పంపిణీ చేయనున్నట్టు తెలుస్తోంది.

## ఇజ్రాయెల్ వెన్నంటి నిలుస్తాం.. ఉగ్రవాదంపై పోరుకు మద్దతు

**- బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్**

**టీ మీడియా, అక్టోబర్ 19, టెల్ అవివ్ :**
పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ దాడులు, ఇజ్రాయెల్ ప్రతిదాడులతో అట్టుడుకుతున్న ఇజ్రాయెల్‌లో బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్ గురువారం అడుగుపెట్టారు. హమాస్‌తో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్‌కు తాము పూర్తి బాసటగా నిలుస్తామని ఈ సందర్భంగా రిషీ సునాక్ భరోసా ఇచ్చారు. ఉగ్రవాదమనే దుష్టశక్తితో పోరాడుతున్న మీకు సంఘీభావం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో యుద్ధ



వాతావరణం, హమాస్ దాడుల గురించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్‌తో రిషీ సునాక్ సంప్రదింపులు జరుపుతారు. కాగా, హమాస్ తీవ్రవాద దాడులను ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్‌లో బుధవారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, అధ్యక్షుడితో సమావేశమయ్యారు. యుద్ధ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. యుద్ధం నేపథ్యంలో తర్వాత చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**టీ మీడియా, అక్టోబర్ 19, నడిగూడెం :**
మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో కిలోన్నర బంగారం పట్టివేత

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
అబుదాబి ప్రయాణికుడి వద్ద భారీగా అక్రమ బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్- శంషాబాద్ నుంచి అబుదాబి వెళ్లేందుకు వచ్చిన శ్రీరంగప్ప అనే ప్రయాణికుడి వద్ద కిలోన్నర అక్రమ బంగారాన్ని పట్టుకోవడం జరిగింది. నిందితుడి లగేజీని సీఐఎస్ఎఫ్ అధికారులు స్క్రీనింగ్ చేశారు. అందులో కిలోన్నర బంగారం బిస్కెట్లను గుర్తించారు. బంగారం స్వాధీనం



చేసుకున్న సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ అధికారులు నిందితుడిని కస్టమ్స్ అధికారులు అప్పగించారు. స్వదేశం నుంచి విదేశాలకు తరలిస్తూ అక్రమ బంగారం పట్టుబడడం ఎయిర్ పోర్ట్ చరిత్రలోనే మొదటిసారి కావడం గమనార్హం. దుబాయ్, షార్జా, అబుదాబి నుంచి అక్రమ బంగారం పట్టుబడడం చూసిన అధికారులు మొదటి సారి ఇండియా నుంచి విదేశాలకు అక్రమ బంగారం తరలించేందుకు ప్రయత్నించి పట్టుబడడం మొదటి సారి కావడం విశేషం.

## సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ కీలక హామీ

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
ఈ క్రమంలోనే భూపాలపల్లిలో సింగరేణి కార్మికులతో రేవంత్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు అంశాన్ని మేనిఫెస్టోలో చేరుస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికులను రెగ్యులర్ చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంతకాలం ఒక్క అధికారినే సింగరేణికి సీఎండీగా ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. గనుల బిల్లుకు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ మద్దతు తెలపలేదా అన్నారు. సింగరేణి లాభాల్లో ఉండాలంటే మంచి యాజమాన్యం ఉండాలన్నారు. గండ్ర సత్యనారాయణ ఎన్నిసార్లు ఓడిపోయినా మీతోనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే సింగరేణి సమస్యలు అన్ని పరిష్కరిస్తామన్నారు. డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు జరగాలంటే డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు.



## లారీలో రూ.750 కోట్ల డబ్బు

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల కోడ్ ఎప్పుడు అయితే వచ్చిందో అప్పటి నుంచే అధికారులు, పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట లక్షలాది రూపాయల నగదు పట్టుబడుతున్న విషయాలను మనం చూస్తున్నాం. కానీ తాజాగా గద్వాల్ దగ్గర రూ. 750 కోట్లు పట్టివేశారు. దీంతో అందరూ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎన్నికల కోసం ఇంత భారీగా ఖర్చు చేస్తున్నారా.? అసలు ఈ డబ్బు ఎక్కడి నుంచి వస్తుందనేది మాత్రం తెలియాల్సి ఉంది. కేరళ నుంచి తెలంగాణకు లారీలు భారీగా డబ్బు తరలింపు చేపట్టారు. ఓ పెద్ద లారీలు 500 రూపాయల నోట్ల కట్టలు దాదాపు 750 కోట్లు కనిపించడంతో అధికారులు షాక్ అయ్యారు. లారీ డ్రైవర్ ను పట్టుకొని విచారిస్తున్నారు అధికారులు. ఇంకా ఎన్ని లారీలు ఉన్నాయి.. కేవలం ఇవేనా..? ఇంకా నగదు ఉందా..? అసలు ఎవరు పంపించారు..? ఎక్కడి నుంచి వచ్చింది అనే కోణంలో ప్రశ్నిస్తున్నారు. ఆర్బీఐ నిబంధనల ద్వారానే ఈ డబ్బును తరలిస్తున్నట్టు నిర్ధారణ అయినట్టు సమాచారం.

## ఏసీబీ వలలో టౌన్ ప్లానింగ్ అధికారులు

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్:**
సరూర్‌నగర్‌లోని జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి నుంచి రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా హయత్‌నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ ఉమతో పాటు అదే విభాగంలో పనిచేస్తున్న పొరుగు సేవల ఉద్యోగి లక్ష్మణ్‌ను అవినీతిశాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితం గుర్రంగూడకు చెందిన సుధాకర్‌రెడ్డి తన ఇంటి నిర్మాణం కోసం హయత్‌నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఉమను కలిశారు. అనుమతి కోసం ఉమ రూ.లక్షన్నర




లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు సుధాకర్‌రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ముందస్తుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం గురువారం బాధితుడి నుంచి ఉమ, లక్ష్మణ్ డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ తెలిపారు.

## డ్రీమ్11లో రూ.కోటిన్నర గెలిచిన ఎస్ఐ

**- సస్పెన్షన్**

**టీ మీడియా, అక్టోబర్ 19, మహారాష్ట్ర :**
ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ డ్రీమ్ 11లో రూ.కోటిన్నర గెలుచుకొని వార్తల్లో నిలిచిన ఎస్ఐ సోమనాథ్‌ను సస్పెండు చేస్తున్నట్లు ఏసీపీ సతీశ్ మానే ధ్రువీకరించారు. నిబంధనలను అతిక్రమించి పోలీస్‌శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించారంటూ ఏసీపీ తెలిపారు. మహారాష్ట్రలోని పింప్రీ - ఛించ్వాడ్ పోలీస్ కమిషనరేటులో పనిచేసే సోమనాథ్ అక్టోబరు 10న విధుల్లో ఉండి.. ఇంగ్లాండ్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌పై బెట్టింగులో పాల్గొన్నారని తెలిపారు. ఆయనపై తదుపరి




విచారణ బాధ్యతలను డీసీపీకి అప్పగించారు. మూడు నెలలుగా సోమనాథ్ డ్రీమ్ 11లో తన అదష్టాన్ని పరీక్షించుకొంటున్నారు. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన ఇంగ్లాండ్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌లో ఉత్తమంగా ఆడిన ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసుకున్న ఆయన.. ఫాంటసీ గేమ్‌లో అగ్రస్థానంలో నిలిచి రూ.1.5 కోట్లు గెలుచుకున్నారు.

# వికలాంగుల పింఛన్‌ను రూ.6,016కి పెంచుతాం

**మంత్రి కేటీఆర్**

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్:**

వైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల కతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. వికలాంగుల కోసం తొమ్మిదిన్నరేళ్లలో రూ.10,300 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ 3 నుంచి 4 శాతానికి పెంచినట్లు గుర్తు చేశారు."వికలాంగులకు ప్రస్తుతం రూ.4,016 పింఛన్ ఇస్తున్నాం. కేసీఆర్ మళ్లీ సీఎం కాగానే రూ.6,016కు పింఛన్ పెంచుతాం. కాంగ్రెస్ పాలిత రాష్ట్రం కర్ణాటకలో ఇస్తున్న పింఛన్ రూ.1,100. ఛత్తీస్‌గఢ్‌లో రూ.4 వేలు పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇస్తుందా? ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో గుజరాత్‌లో బిజెపి సర్కారు ఇస్తున్న పింఛన్ రూ.600 నుంచి రూ.వెయ్యి మాత్రమే. కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ కాదు.. 11 సార్లు అవకాశం ఇచ్చారు" అని కేటీఆర్ అన్నారు.



# ఓట్ల కోసమే నిరుద్యోగులపై ప్రేమ : షర్మిల

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**

నిరుద్యోగుల బలిదానాల మీద అధికార పీఠం ఎక్కి నిరుద్యోగులనే నిండా ముంచిన దుర్మార్గులు మీరు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా తెలంగాణ మంత్రిపై విమర్శలు గుప్పించారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భ్రుతి అంటూ మీరు చేసిన మోసాలు చాలు.. ఈ నిరుద్యోగుల ఆగ్రహజ్వాలల్లోనే మీ ప్రభుత్వం మంట కలిసిపోతుందని శాపనార్థాలు పెట్టారు. నిన్నటి వరకు టీఎస్‌పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తోందన్న కేటీఆర్ ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో ప్రక్షాళన అంటున్నారని, అంటే చిన్నదొర తప్పు అంగీకరించినట్లే కదా? అన్నారు. ఓట్ల కోసం కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు టీఎస్పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తుందని చెప్పారని, ఇప్పుడు టీఎస్పీఎస్సీ ప్రక్షాళన అంటున్నారని విమర్శించారు. అంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్టే కదా? అన్నారు. ఉద్యోగాలు ఇవ్వమని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు మాట్లాడలేదని, కానీ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బంకుతున్నాడన్నారు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించింది మీరే..పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదన్నది మీరే.. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నది మీరేనని కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డ్రామాలన్నీ ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా! ఇన్ని రోజులు టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలు నిజం.మీరు పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నదే వాస్తవం. ఏళ్ల తరబడి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని తెలంగాణ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు తెలంగాణ చరిత్రలో నిరుద్యోగ ద్రోహులుగా నిలిచిపోతారన్నారు.



## రాహుల్ గాంధీ మాటలకు తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు

**- ఎమ్మెల్సీ కవిత**

**టీ మీడియా, అక్టోబర్ 19, ఆర్మూర్:**



రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఆర్మూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 365 రోజుల పాటు చెరువులు కళకళలాడుతున్నాయని చెప్పారు. రైతులంటే కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపని విమర్శించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తే రైతుబంధు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇది తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రేమికులకు మధ్య జరుగుతున్న యుద్ధమని చెప్పారు. రేవంత్ రెడ్డి పక్కా తెలంగాణ వ్యతిరేకి అని విమర్శించారు. ఆయన రేవంత్ రెడ్డి కాదని, రేటెంత రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. విభజన హామీలపై కేంద్రాన్ని ఏనాటూ ప్రశ్నించలేదన్నారు. సింగరేణిని నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, తాడిచర్ల లాంటి గనులను ప్రైవేటు పరం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కేంద్రం కోల్ బ్లాకులను వేలం వేస్తుంటే కాంగ్రెస్ చోద్యం చూసిందన్నారు. కుటుంబ రాజకీయాల గురించి ప్రియాంక గాంధీ మాట్లాడటం పెద్ద జోక్ అంటూ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మోతీలాల్ కొడుకు నెహ్రూ.. జవహర్‌లాల్ కూతురు ఇందిరా.. ఆమె కొడుకు రాజీవ్.. ఆయన కూతురు ప్రియాంక అని విమర్శించారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

**- మంత్రి తలసాని**

**టీ మీడియా, అక్టోబర్ 19, హైదరాబాద్ :**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో యాభై ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలి. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మొండా మార్కెట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి ప్రచారానికి స్థానిక ప్రజలు మంగళహారతులు, డప్పు చప్పుళ్లు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ..గతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపెట్టామన్నారు. ప్రజల కష్టాల సుఖాల్లో పాలు పంచుకోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికల సమయంలో మాయమాటలతో మన మధ్యకు వస్తున్నారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన జిల్లా పరిశ్రమల అధికారి మేనేజర్

**టీ మీడియా, అక్టోబర్ 19, జయశంకర్ భూపాలపల్లి :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల అధికారి గంగాధర శ్రీనివాస్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన గుగులోతు లచ్చిరాం గత సంవత్సరం అశోక్ లేలాండ్ వాహనాన్ని రూ. 53 లక్షలకు జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి సబ్సిడీ కోసం జిల్లా పరిశ్రమల శాఖలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ లచ్చిరాం నుంచి మొదట రూ. 50 వేలు తీసుకున్నాడు. అనంతరం మళ్లీ రూ. 60,000 కావాలని డిమాండ్ చేయడంతో లచ్చిరం వరంగల్‌లోని ఏసీబీ కార్యాలయంలో సంప్రదించారు. దీంతో లచ్చిరం గురువారం రూ. 15000 జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్‌కు లంచంగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతన్ని హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు షాక్

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 19, పెద్దపల్లి బ్యూరో :**



బిఆర్ఎస్ మ్యానిఫెస్టో తో ప్రతిపక్షాకు షాక్ లో వున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణ లో రాగినేడు గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన బుర్ర అంజయ్య తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు పుచ్చుకున్నారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మరోసారి రైతు, మహిళ, నిరుపేదల పక్షపాతి అని నిరూపణ అయిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో రైతుబంధు ద్వారా ప్రతి ఏటా ఎకరానికి 16 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. మహిళలకు మూడు వేల రూపాయలు ప్రతినెల అందిస్తామని, తెల్ల కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడంతోపాటు రైతు బీమా తరహాలో బీమా వర్తింప చేస్తామన్నారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గ్రామాల్లో మీ ఇండ్ల ముందు మీ కళ్ళముందే కనబడుతుందనన్నారు. సీఎం కేసీఆర్ మాటలతో కాకుండా చేతలతో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికల సీజన్లో వచ్చే నాయకులు ఎన్నికల తర్వాత కనబడరని, బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం మీ కష్టసుఖాలలో వెన్నంటి ఉంటారన్నారు. వారంటీ లేని 6 గ్యారంటీల పత్రాలతో వచ్చేవారిని నమ్మి మోసపోవద్దన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయి అభివృద్ధి పథంలో నడిపించే మహానుభావుడు సీఎం కెసిఆర్ ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడమే మన కర్తవ్యం అన్నారు. పెద్దపల్లిలో ఎగిరేది గులాబీ జెండా మాత్రమే అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటెయ్యడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు పలు పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్రవంతి శ్రీనివాస్, సర్పంచ్ మల్క రేవతి కుమారస్వామి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు 'సుప్రీం' నోటీసులు

**టీ మీడియా, అక్టోబర్ 19, న్యూఢిల్లీ :**



ఢిల్లీ పోలీసులకు గురువారం సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఉపా కేసులో అరెస్టయిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. పురకాయస్థ, అమిత్ చక్రవర్తి తరఫు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్ కామత్ సుప్రీంకోర్టుల పిటిషన్ దాఖలు చేశారు. ఇద్దరు జైలులో ఉన్నారని, సత్వరమే పిటిషన్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. పిటిషన్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ నెల 30లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు పోలీసులకు జారీ నోటీసుల్లో ఆదేశించింది. కోర్టు ఇంతకుముందు కేసును 16న విచారించేందుకు అంగీకరించింది. ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ నమోదు చేసిన ఉపా కేసులో అరెస్ట్, రిమాండ్ సవాల్ చేస్తూ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యూస్‌క్లిక్ ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్. విదేశీ నిధుల నిధుల వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే.

## అవెన్యూ ప్లాంటేషన్ సరిగా నిర్వహించాలి

**- డిఎల్పిఓ ప్రభాకర్ రావు**

**టీ మీడియా, అక్టోబర్ 19, జన్నారం:**




అవెన్యూ ప్లాంటేషన్ ను సరిగా నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. మండలంలోని చింతగూడ గ్రామంలో గల గ్రామపంచాయతీ పనితీరును గురువారం రోజున ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం జరిగేలా చూడాలని తడి పొడి చెత్త ద్వారా ఎరువు తయారు చేయాలని సూచిస్తూ స్మశాన వాటికలో వాటి నిర్వహణ నిమిత్తం అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లు మురికి కాలువలు శుభ్రంగా ఉండేలా చూసుకొని అవెన్యూ ప్లాంటేషన్ సరిగా నిర్వహించి అన్ని ప్రాంతాలలో 100% మొక్కలు బతికేలా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరే జ్యోతి శిరీష్, మండల పంచాయతీ అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణీ విజయవంతం





**టీ మీడియా, అక్టోబర్ 19,ముదిగొండ**

విజయవంతంగా పూర్తిఅయిన ఇంటింటికి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణి కార్యక్రమం వెంకటాపురం గ్రామం లో సీయల్పి లీడర్ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క గారి అదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలా కార్డులను ప్రతి ఇంటికి పంపిణి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు వివరించి మల్లు భట్టి విక్రమార్క గారిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం శుక్రవారంతో 100% విజయవంతంగా పూర్తి అయింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గుడిపూడి బుచ్చిరామయ్యకి, గ్రామ కాంగ్రెస్ నాయకులకు, బూత్ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు అందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు కందుల శంకరయ్య, గంట వెంకట్రావు తెలిపారు.